## వడదెబ్బతో మహిళ మృతి



**కొత్తగూడెం, మే15(నినాదం)**

తన పొలంలో మొక్కజొన్న తూర్పాలు పోస్తుండగా వడదెబ్బ తగిలి ఓ మహిళ మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని వేపల్లగడ్డ గ్రామపంచాయతీ హోలియా తండ గ్రామానికి చెందిన బానోత్ శాంతి(40) తన పొలంలో ఉన్న మొక్కజొన్న పంటకు తూర్పాలు పట్టేందుకు వెళ్లింది. ఈ క్రమంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఒక్కసారిగా పొలంలోనే కుప్పకూలి చనిపోయింది. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త మోహన్ కూడా ఇటీవల కాలంలోనే మృతి చెందాడు. దీంతో అటు తండ్రిని, ఇటు తల్లిని కోల్పోయిన ఆ ఇద్దరు పిల్లలు అనాథలుగా మిగిలారు. ఈ హృదయ విదారక ఘటనలతో స్థానికులను కంటతడిపెట్టించింది.

# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఘోర వైఫల్యం

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వనమా రాఘవేందర్ ధ్వజం




- రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నిలువు దోపిడీ
- అధికారులు, రైస్ మిల్లర్లు, దళారుల కుమ్మక్కు
- రైతుల సంక్షేమం కేవలం బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌తోనే సాధ్యం
- పెనగడప ఐకేపీ కేంద్రాన్ని సందర్శించిన వనమా రాఘవేందర్



**కొత్తగూడెం, మే 15(నినాదం)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులను చిన్నచూపు చూస్తోందని, వరి ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. శుక్రవారం చుంచుపల్లి మండలం పరిధిలోని పెనగడప వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి, రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరి ధాన్యాన్ని పరిశీలించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో స్థానిక అధికారులు అందుబాటులో లేకపోవడంపై వనమా రాఘవేందర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడున్న సిబ్బందితో మాట్లాడి, ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం అందుబాటులో లేని అధికారులకు ఫోన్ ద్వారా కనెక్ట్ అయ్యి... తక్షణమే వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. నెల రోజులుగా ధాన్యం కొంటామని చెబుతూ కాలయాపన చేస్తున్నారని, అకాల వర్షాలు కురిస్తే అన్నదాతల పరిస్థితి ఏంటి? రైతుల ప్రాణాలతో చెలగాట మాడొద్దని హెచ్చరించారు.

### కేసీఆర్ పాలనే రైతులకు శ్రీరామరక్ష

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ రైతులకు అండగా నిలిచారని వనమా గుర్తుచేశారు. cగత ప్రభుత్వంలో సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తూ, సమయానికి యూరియా అందించి రైతులను రాజులా చూసుకున్న ఘనత కేసీఆర్ దక్కిందని అని స్పష్టం చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కరెంట్ కోతలతో, యూరియా కొరతతో రైతులను ఇబ్బందుల పాలు చేస్తోందని విమర్శించారు.

### దళారుల రాజ్యంగా మారింది..

ధాన్యం కొనుగోలులో పలు అక్రమాలు జరుగుతున్నా యని, అధికారులతో రైస్ మిల్లర్లు, దళారులు కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని వనమా ఆరోపించారు. తూకాల్లో కోతలు విధిస్తూ రైతుల పొట్ట కొడుతున్నారని మండిపడ్డారు. అన్నదాతల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగలకు మానదని శపించిన ఆయన, ఎటువంటి కోతలు లేకుండా ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

### పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం!

రైతులకు అందాల్సిన ప్రతి సాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని, ధాన్యం కొనకపోవడంతో రైతుల జీవితాలు ఉరితాడులా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వరి ధాన్యం కొనుగోలు చేయకపోతే, రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహా ధర్నాలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

### భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్, ప్రముఖ నాయకులు హమీద్, నరేందర్, చింతలపూడి జగన్, పెద్దమల్ల నరేందర్, ఉర్దూ ఘర్ మాజీ చైర్మన్ అన్వర్ పాషా, రుక్మాంగధర్ బండారి, వేముల ప్రసాద్, అంబుల వేణు, మాజీ సర్పంచ్ మోతి, శివ, శ్రీకాంత్, బత్తుల శీను, కన్ని, హైమద్, బొందుగుల శ్రీధర్, సురేందర్, పావులూరు చంద్రయ్య, ముత్యాల ప్రవీణ్, పిల్లి కుమార్, బట్టు మంజుల, పాషా, కాజా, లచ్చిరాం, మనోజ్, వినోద్, భూపతి శ్రీను, సయ్యద్ జానీ, కాళీ, కాపు శ్రీకాంత్, ఇర్ఫాన్, యూనిరి రాజేష్, ముదిగుల శివ, నూతన్, జగడం కిరణ్, జూపెల్లి దుర్గాప్రసాద్, వాసు, మల్ల గౌతమ్, ఎస్.కె. అహ్మద్, అప్సర్ జహ (1వ వార్డు మెంబర్), తగరం శీను, విడగొట్టి మహేష్, వినగంటి శ్రీను, బషీర్ బాషా, యాకూబ్ గోరి, పావురాల పుల్లయ్య, కట్టా వెంకన్న, పోతురాజు సతీష్, కట్టా మహేష్, పోతురాజు శీను, కట్టా నాగమణి, పి. రమణ, కట్టా ప్రవీణ్, కట్టా భార్గవ్, వద్దే మనోజ్, యూసఫ్ ఖాన్, ఈ. రాంబాబు, తగరం రాంబాబు, ఉరుపెట్టి పుల్లయ్య, మంగళగిరి రామకృష్ణ, పింగళి శ్రీను తదితర బిఆర్ఎస్ శ్రేణులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

